క్లుప్తంగా

సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలి

నర్సంపేట : బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని విజయవంతం చేయాలని సేవాలాల్ దేవాలయ కమిటీ చైర్మన్ భూక్యా గోపాల్ నాయక్, కమిటీ అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్ నాయక్, ప్రధాన కార్యదర్శి అజ్మీరా శంకర్ నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 15వ తేదీన (శనివారం) జరిగే సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా నెక్కొండ నుంచి మాధన్నపేట రోడ్డులోని సేవాలాల్ దేవాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.

చర్య తీసుకోవాలి



పర్వతగిరి : రంగారెడ్డి జిల్లా చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి చేసిన వీర రాఘవరెడ్డి పై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో మంగళవారం వి లేకరుల సమావేశం నిర్వహించారు. జంగిలి భాస్కర్, వల్లందాస్ లక్ష్మణ్, రామచందర్ పాల్గొన్నారు.

రేణుకా ఎల్లమ్మకు బోనాలు



నర్సంపేట రూరల్ : నర్సంపేట పట్టణంలోని సర్వాపురం, ద్వారకపేట గ్రామ గౌడకులస్తుల ఆరాధ్య దైవమైన రేణుకా ఎలమ్మకు మహిళలు మంగళవారం బోనాలు సమర్పించారు. అనంతరం నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్‌రెడ్డి, మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్, గౌడసంఘం నాయకులు పూజలు నిర్వహించారు.

ఉత్సవాలకు విరాళం



రాయపర్తి : మండలంలోని మైలారం గ్రామంలో నిర్వహించే దుర్గమ్మ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే మారమ్మతల్లి పండుగకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం రూ.50వేలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, రంగారెడ్డి, సుధాకర్‌రెడ్డి, కోల సంపత్, కాల నీవాసులు వెంకన్న, రాములు పాల్గొన్నారు.

పెద్దమ్మతల్లి ఆలయాన్ని సందర్శించిన మాజీ మంత్రి దయాకర్ రావు

రాయపర్తి మండలంలోని కొత్తూరులో నిర్మిస్తున్న పెద్దమ్మతల్లి ఆలయాన్ని మంగళవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సందర్శించారు. అనంతరం అదే గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పాతూరి శివరామయ్య మృతిచెందగా అతని పాడె మోశారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. మాజీ జెడ్పీటీసీ రంగు కుమార్‌గౌడ్, పూస మధు, ముదిరాజ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

లూర్ధు మాతా ఉత్సవాలు

● గుంటూరుపల్లిలో ప్రత్యేక ప్రార్థనలు



నల్లబెల్లి : మండలంలోని కొండాయిల్‌పల్లి శివారు లూర్ధునగర్ (గుంటూరుపల్లి)లో లూర్ధుమాత ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. గ్రామం ఏర్పాటై 84 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా విచారణ గురువు ఫాదర్ బాసాని ప్రకాశ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. గ్రామస్తులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన సందేశకులు గ్రామంలోని ర్యాలీ నిర్వహించి లూర్ధుమాత దేవాలయానికి చేరుకొని ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫాదర్ ప్రకాశ్ మాట్లాడుతూ లూర్ధుమాత గొప్పదనాన్ని వినిపించారు. ఉత్సవాల్లో గ్రామస్తులు అల్లం శౌరెడ్డి, బోనం శౌరెడ్డి, తుమ్మ విజయ రెడ్డి, గ్రామస్తులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

బిట్స్‌లో ప్రాంగణ నియామకాలు

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని లక్నెపల్లి శివారు బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఇన్ఫోసిస్ కంపెనీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రాంగణ నియామకాలు చేపట్టారు. రాత పరీక్ష, గ్రూప్ డిస్కర్షన్, హెచ్‌ఆర్ రౌండ్ పూర్తి కాగా ఆరుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. సంవత్సరానికి రూ. 3.6లక్షల వేతనం అందించడం జరుగుతుందని, విద్యార్థులను బీటెక్ పూర్తి అయిన తర్వాతనే జాబ్‌లోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎంపికైన విద్యార్థులను బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, కళాశాల సెక్రటరీ డాక్టర్ రాజేశ్వర్‌రెడ్డిలు అభినందించారు.

పన్ను వసూళ్లు వెరీ స్లో..

వంద శాతం లక్ష్యం సాధించేనా?

● ఇంటి పన్నుల వసూళ్లు ఆలస్యం

● మార్చిలోపు పూర్తయ్యేనా !



కొత్తూరులో ఇంటి పన్ను వసూలు చేస్తున్న అధికారులు (ఫైల్)



మంగళవారిపేటలో..

ఖానాపురం : గ్రామాల్లో ఇంటి పన్నుల వసూళ్లు త్వరగా పూర్తి చేయాలని అధికారుల నుంచి ఆదేశాలున్నాయి..కానీ గ్రామాల్లో వసూళ్లు మాత్రం ఆలస్యమవుతున్నాయి. కేవలం నెలన్నర సమయం మాత్రమే ఉండటంతో వంద శాతం పూర్తయ్యేందుకు సిబ్బంది పన్ను వసూళ్లను ముమ్మరం చేయాల్సిన అవసరం ఉంది. ఖానాపురం మండలంలో 20 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వీటి పరిధిలో ఇంటి పన్నులను ప్రతీ సంవత్సరం పంచాయతీ అధికారులు వసూళ్లు చేస్తుంటారు. వంద శాతం పూర్తి చేయాలని ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు ఉండడంతో సిబ్బంది ఇంటింటికి తిరిగి పన్నులు వసూలు చేస్తున్నారు. అయితే గ్రామాల్లో పన్నుల వసూళ్లు మరింత ఆలస్యమవుతున్నాయి. ప్రతీ గ్రామ పంచాయతీ పరిధిలో ఆర్థిక సంవత్సరం మార్చి 31లోపు ఇంటి పన్నులు వసూలు చేయాల్సి ఉంటుంది. ఇప్పటి వరకు ఒక్క గ్రామ పంచాయతీ పరిధిలోనూ ఇంటి పన్నులు వంద శాతం పూర్తికాలేదు. ఒక్కో గ్రామ పంచాయతీ పరిధిలో స్వల్పంగానే ఉన్నప్పటికి వసూళ్లు మాత్రం పూర్తికావడం లేదు. మేజర్ గ్రామ పంచాయతీల్లో అధిక మొత్తంలో ఇంటి పన్నులు ఉండగా మిగతా పంచాయతీల్లో నామమాత్రంగానే ఉన్నాయి. వీటిని వసూలు చేయడానికి పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించి పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. అశోక్‌నగర్ పరిధిలో రూ.2,17,959, అయోధ్యనగర్‌లో రూ.24,329, భద్రుతండాలో రూ.15,154, బండమీది మామిడితండాలో రూ.15,189, బోటిమీదితండాలో రూ.8,956, బుధరావుపేటలో రూ.2,09,864, చిలుకమ్మనగర్‌లో రూ.10,567, చిలుకమ్మతండాలో రూ.9,161, దబ్బీర్‌పేటలో రూ.26,760, ధర్మరావుపేటలో రూ.10,3787, కీర్యతండాలో రూ.3,781, ఖానాపురంలో రూ.2,23,464, కొడ్తిమాటుతండాలో రూ.14,505, కొత్తూరులో రూ.68,867, మంగళవారిపేటలో రూ.65,126, మనుబోతులగడ్డలో రూ.91,488, నాజీతండాలో రూ.12,841, రాగంపేటలో రూ.44,757, రంగాపురంలో రూ.49,866, వేపచెట్టుతండా పరిధిలో రూ.15,181 ఇంటి పన్నులు వసూలు చేయాల్సి ఉంది. అయితే ఆయా గ్రామాల పంచాయతీ అధికారులు మరింత దృష్టిపెడితే వంద శాతం పూర్తి అయ్యే అవకాశాలు ఉన్నాయి.

వంద శాతం పూర్తి చేయిస్తాం..



గ్రామాల్లో ఇంటి పన్నుల వసూళ్లను ముమ్మరంగా చేయిస్తున్నాం. మండలంలో ఇప్పటి వరకు 70.37 శాతం పన్ను వసూలు పూర్తి చేయించాం. మార్చి 31వ తేదీలోపు అన్ని గ్రామాల్లో వంద శాతం పన్నుల వసూలు చేయిస్తాం. గ్రామాల్లోని ప్రజలు సైతం అధికారులకు సహకరించి పన్నులు చెల్లించాలి. తద్వారా గ్రామాల అభివృద్ధికి దోహదపడుతుంది.

\- అంబటి సునీల్‌కుమార్, ఎంపీడీఓ, ఖానాపురం

మండమెలిగె.. తల్లులు మురిసె



మద్దిమేడారంలో సమ్మక్క, సారక్క గద్దెలు

నల్లబెల్లి : మండలంలోని నాగరాజుపల్లి మద్దిమేడారంలో పూజారి దురిశెట్టి సమ్మయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం మండమెలిగె పండుగ నిర్వహించడంతో తల్లులు మురిసిపోయారు. గుండ్లపహాడ్ శివారు గాంధీనగర్‌లోని సమ్మయ్య ఇంటి నుంచి ఆనవాయితీ ప్రకారం పసుపు, కుంకుమ, పూజా సామగ్రిని డోలు వాయిద్యాలు, డప్పు చప్పుళ్లతో పూజారులు మద్దిమేడారం తీసుకు వెళ్తూ గ్రామ దేవతలకు పూజలు చేశారు. ఆలయ ప్రవేశ మార్గంలో రోడ్డుకు ఇరువైపులా ధ్వజస్తంభాల వద్ద కల్లు, నీరు, పాలు, బెల్లం పానకం ఆరగింపు చేశారు. అనంతరం తల్లుల గద్దెలను పసుపు, కుంకుమలతో అలంకరించి ప్రాంగణాన్ని ముగ్గులతో సుందరంగా తీర్చిదిద్దారు. పూజారులు కంకణాలు కట్టి తల్లులకు పూజలు చేస్తూ రాత్రంతా జాగారంతో సంబురాలు చేసుకున్నారు.

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

నర్సంపేట : హైదరాబాద్ బాగ్‌లింగంపల్లి ఓంకార్ భవన్‌లో ఈనెల 16వ తేదీన జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు మొగిలి ప్రతాప్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు పట్టణంలోని కార్యాలయంలో మంగళవారం అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కోడి సోమన్న ఆధ్వర్యంలో సదస్సు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మొగిలి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై పోరాడాలని పిలుపునిచ్చారు. ఆదివాసీ, గిరిజనులు, పేదల భూములకు పట్టాలు ఇవ్వడంలో బీజేపీ, బీఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రతిఘటన పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర సదస్సుకు ఆదివాసీలు, పేదలు, దళిత ప్రజానీకం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు కొమ్ముక రవి, అఖిల భారత రైతు సంఘం డివిజన్ నాయకులు దుంపల్ల సంపత్, ప్రజా సంఘాల నాయకులు సులేమాన్, భాష, వెంకటేష్ పాల్గొన్నారు.

విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

● ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వినోద్‌కుమార్



నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నెక్కొండ : విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకే బడ్జెట్‌లో కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించలేదని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి బానోత్ వినోద్‌కుమార్ ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో కేంద్ర బడ్జెట్ తీరును నిరసిస్తూ ఆ సంఘం నాయకులు బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం విద్యాను కార్పొరేట్, ప్రైవేటీకరణకు బాటలు వేస్తోందని విమర్శించారు. నాయకులు రాజేశ్, విజేందర్, అజయ్, బన్నీ, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

పశువైద్య శిబిరాలను వినియోగించుకోవాలి



చికిత్స చేస్తున్న రామ్మోహన్, సోమశేఖర్

నెక్కొండ : రైతులు పశు వైద్యశిబిరాలను వినియోగించుకోవాలని పశు వైద్యాధికారి రామ్మోహన్ అన్నారు. మండలంలోని వెంకటాపురంలో మంగళవారం పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖల ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధి నివారణ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో 53 పశువులు రాగా 28 ఎదకు రానివి, 22 దూడలకు నట్టల నివారణ చర్యలు, 3 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స చేశామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి పశువైద్యాధికారి సోమశేఖర్, జేవీఓ నాగేంద్ర, మహబూబాబాద్ ఏరియా గోపాలమిత్ర సూపర్‌వైజర్ కరిమిళ్ల రఘువీర్, గోపాలమిత్రలు రావుల రాజు, ఎస్.రామరాజు, పశు మిత్రలు, పాడి రైతులు పాల్గొన్నారు.

'స్థానిక' ఎన్నికలకు సిద్ధం కావాలి



నర్సంపేట రూరల్: ఆర్వో, ఏఆర్వోలకు శిక్షణ ఇస్తున్న అధికారులు



పర్వతగిరి: మాట్లాడుతున్న ఎంపీడీఓ శంకర్‌నాయక్, పక్కన అధికారులు

● ఆర్వోలు, ఏఆర్వోలకు ప్రత్యేక శిక్షణ

నర్సంపేట రూరల్ : త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వం సిద్ధం కావాలని నర్సంపేట ఎంపీడీఓ శ్రీనివాసరావు పేర్కొన్నారు. నర్సంపేట మండల పరిషత్ కార్యాలయంలో నర్సంపేట, నెక్కొండ, ఖానాపురం గ్రామాల ఆర్వోలు, ఏఆర్వోలకు మంగళవారం శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణలో ఖానాపురం, నెక్కొండ ఎంపీడీఓలు సునీల్‌కుమార్ రాజ్, ప్రవీణ్, ఆర్వోలు, ఏఆర్వోలు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించాలి

పర్వతగిరి : స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీఓ మాలోత్ శంకర్‌నాయక్ సూచించారు. ఈ మేరకు మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం పర్వతగిరి, వర్ధన్నపేట, రాయపర్తి మండలాలకు చెందిన రెండో సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు–2025 స్టేజ్–1ఆర్వో, ఏఆర్వో, స్టేజ్–2ఆర్వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పర్వతగిరి, రాయపర్తి, వర్ధన్నపేట మండలాల ఎంపీడీఓలు శంకర్‌నాయక్, కిషన్, వెంకటరమణ, టీఓటీలు శ్రీనివాస్, సురేష్‌బాబు, కృష్ణమూర్తి, మనజెందర్‌రెడ్డి, ఏవీఆర్ చార్యులు, ఎంపీఓలు శ్రీనివాస్, ప్రకాశ్, ధనలక్ష్మి, ఆర్వోలు, ఏఆర్వోలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అభ్యంతరాలు తెలియజేయాలి

పోలింగ్ కేంద్రాలపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్న ఈనెల 13వ తేదీలోపు లిఖిత పూర్వకంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలియజేయాలని ఎంపీడీఓ మాలోత్ శంకర్‌నాయక్ అన్నారు. ఈ మేరకు ఎంపీడీఓ కార్యాలయం నోటీసు బోర్డులో మంగళవారం డ్రాఫ్ట్ ఎంపీటీసీ, జెడ్పీటీసీ పోలింగ్ కేంద్రాల జాబితాను అంటించారు.

పోలింగ్ కేంద్రాల జాబితా ప్రకటన

నల్లబెల్లి : ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితాను ఎంపీడీఓ కార్యాలయ సూపరింటెండెంట్ అబిద్ అలీ మంగళవారం ప్రకటించారు. మండలంలో పురుషులు 15,502, మహిళలు 16,182, మొత్తం ఓటర్లు 31,684 మంది కాగా 11 ఎంపీటీసీ స్థానాలు, ఒక జెడ్పీటీసీ స్థానానికి ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు 53 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శారద, జూనియర్ అసిస్టెంట్ శైలజ, సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



వర్ధన్నపేట: మాట్లాడుతున్న ఏపీఎం వేణు



చెన్నారావుపేట: పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

వర్ధన్నపేట : గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యవంతంగా ఉండాలని ఏపీఎం వీర్ల వేణు అన్నారు. మంగళవారం పీడీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని బృందావన మహిళా సమైక్య కార్యాలయంలో మానవ అభివృద్ధి సూచికలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏపీఎం వేణు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య సూత్రాలను పాటించాలన్నారు. కాగా ఇల్లంద తుంగభద్ర వీఓ, ఎంఎస్ అధ్యక్షురాలు ఎడ్ల అరుణ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని వచ్చిన సందర్భంగా వర్ధన్నపేట సమైక్య ప్రతినిధులు ఆమెను ఘనంగా సత్కరించి అభినందించారు. ఈపీఎం అశోక్, సీసీలు గోలి కొమురయ్య, స్వామి, రమేష్, ప్రతినిధులు సునీత, రజిత, వివిధ గ్రామాల అధ్యక్షులు, రాయపర్తి, వర్ధన్నపేట, పర్వతగిరి ఎస్వీఈపీ, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

చెన్నారావుపేట : గ్రామాల్లోని ప్రతీ ఒక్కరు తమ ఆరోగ్య ప్రమాణాలు పెంచుకోవాలని జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ మునిగాల దయాకర్, ఎంపీఎం వేణు, ఈశ్వర్‌లు పేర్కొన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలోని ఆశాజ్యోతి మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం మానవ అభివృద్ధి సూచికపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వండుకునే పద్ధతులు, పిల్లల పోషణ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రక్తహీనత, వెయ్యి రోజుల ప్రాముఖ్యతతో పాటు పలు అంశాలపై సభ్యులకు శిక్షణ ఇచ్చారు. అనంతరం ఆరోగ్య సూచనల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సీసీలు కట్టయ్య, మాణిక్యం, సుజాత, మంజుల, శ్రీలత, సమాఖ్య అధ్యక్షురాలు హైమ, సాల్కి, లక్ష్మి, మమత, ఆమని, సుధా, రమేష్, ప్రభాకర్, కుమారస్వామి ఉన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ



దుగ్గొండి: మండలంలోని తొగర్రాయి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు శ్రీసాయి కన్స్ట్రక్షన్స్ బాధ్యులు నంగునూరి సంజీవ్, జ్యోతిర్మయి దంపతులు టై, బెల్టులు, రాగి జావ తాగడానికి స్టీలు గ్లాసులను మంగళవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా హెచ్‌ఎం వెంకటేశ్వర్లు మాట్లాడారు. విద్యార్థులకు సాయం అందించి పాఠశాల అభివృద్ధికి పాటుపడుతున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయులు సత్యనారాయణ, సారయ్య, శ్రీనివాసులు, రజని, రఘు, వేణు గోపాల్, స్వప్న పాల్గొన్నారు.

గుడుంబా స్వాధీనం.. కేసు నమోదు



సీజ్ చేసిన వాహనం, గుడుంబాను చూపుతున్న ఎక్సైజ్ సీఐ నరేశ్‌రెడ్డి

నర్సంపేట రూరల్ : నిషేధిత గుడుంబాతో పాటు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకోని కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ నరేశ్‌రెడ్డి మంగళవారం తెలిపారు. నర్సంపేట మండలంలోని భాంజీపేట శివారులో ఓ వ్యక్తి అక్రమంగా గుడుంబాను తరలిస్తుండగా పట్టుకోని ద్విచక్రవాహనంలో తనిఖీ చేయగా ఐదు లీటర్ల నాటుసారా లభ్యమైందన్నారు. వెంటనే గుడుంబాను స్వాధీనం చేసనని ద్విచక్రవాహనాన్ని సీజ్ చేసి దాసరిపల్లి గ్రామ శివారు సీతారాంతండాకు చెందిన వాంకుడోత్ రవిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అలాగే నెక్కొండ మండలంలోని పెద్దకోర్పోల్ గ్రామ శివారులో వాహనాల తనిఖీ నిర్వహించగా మర్లబాట తండాకు చెందిన బానోత్ హనుమ, జర్పుల చందులాల్‌కు చెందిన ద్విచక్ర వాహనాల్లో 20లీటర్ల గుడుంబా లభ్యం కాగా స్వాధీనం చేసుకోని వారిపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఎస్సై శార్వాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి రక్షించాలి



చెన్నారావుపేట : సమాజంలోని ప్రతీ ఒక్కరు మొక్కలు నాటి రక్షించాలని నెక్కొండ మండలంలోని గుండ్రపల్లికి చెందిన గ్రీన్ ఇండియా చాలెంజ్ అవార్డు గ్రహీత, వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య పేర్కొన్నారు. ఈ మేరకు మండలంలోని లింగగిరి కంఠమహేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో మంగళవారం మొక్కలు నాటారు. అమీనాబాద్ గౌడ సంఘం ఉపాధ్యక్షుడు బూడిద చిన్న వెంకటేశ్వర్లు, పరకాల రాజన్నగౌడ్, మంద సోమయ్య, సదయ్య, భిక్షపతి ఉన్నారు.

ఓర్వలేకనే అసత్య ప్రచారాలు

● కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న తిరుపతిరెడ్డి

నల్లబెల్లి : నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు చేస్తు నిరసన కార్యక్రమాలు చేపట్టారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ఆరోపించారు. పదేళ్లు అధికారంలో ఉండి ప్రజా సమస్యలు పట్టించుకోని బీఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ధర్నాలు, నిరసనలు చేయడం విడ్డూరంగా ఉందని తిరుపతి రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు మండల కేంద్రంలో ఆ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల పాలనలో డబుల్‌బెడ్రూం ఇళ్లు, దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగం ఎంత మందికి ఇచ్చారో బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. మీ మాటలను ప్రజలు విశ్వసించడంలేదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు వైనాల అశోక్, ఇస్తారి శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, ఉపాధ్యక్షుడు మాలోత్ మోహన్, కార్యదర్శులు జెట్టి రామూర్తి, వర్ధం ఇంద్రరెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ఎడాకుల సంపత్ రెడ్డి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బోసింగ్, జిల్లా నాయకులు జిల్లా మునేందర్, తేజావత్ సమ్మయ్య నాయక్, వైనాల పవన్, అజ్మీరా తిరుపతి, పోలుదాసరి భద్రయ్య, శంకరయ్య, జరుపుల రమేశ్ పాల్గొన్నారు.

పంట రుణాలకు ఇన్సూరెన్స్ లింకు!

వర్ధన్నపేట : పంట రుణాలు కావాలంటే ఇన్సూరెన్స్ తీసుకోవాలని బ్యాంకు అధికారులు కొర్రీలు పెడుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్ధన్నపేటలోని స్టేట్ బ్యాంక్ ఇండియా శాఖకు రైతులు పంట రుణాల కోసం వెళ్తున్నారు. ప్రమాద బీమా తీసుకుంటేనే రుణాలు ఇస్తామని బ్యాంకు అధికారులు చెబుతున్నారని రైతులు వాపోతున్నారు. చేసేదేమీ లేక వారు ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి పంట రుణాలు తీసుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బలవంతంగా ఇన్సూరెన్స్ చేయిస్తున్న బ్యాంకు అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



పరామర్శిస్తున్న దయాకర్‌రావు, ధర్మారెడ్డి

రాయపర్తి : మండలంలోని ఊకల్ గ్రామానికి చెందిన లెక్కల మాధవరెడ్డి, బండపల్లి వెంకటయ్య, కొత్తూరు గ్రామానికి చెందిన పాతూరి శివరామయ్య ఇటీవల మృతి చెందారు. కాగా బాధిత కుటుంబ సభ్యులను తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హామ్యా నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు. మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, మహేందర్‌రెడ్డి, చిర్ర మల్లయ్య, వల్లపు కుమార్, హరినాథ్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

గీసుకొండ : గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ మొగిలిచర్లలో ఏనుమాముల మార్కెట్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు చింతం సదానందం తల్లి వెంకటలక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. కాగా వెంకటలక్ష్మి చిత్రపటానికి మంగళవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిలు పూలమాల వేసి సంతాపం తెలిపి సదానందంను పరామర్శించారు. డీసీసీబీ డైరెక్టర్ దొంగల రమేశ్, మాజీ జెడ్పీటీసీ పోలీసు ధర్మారావు, స్థానిక కార్పొరేటర్ మనోహర్, నాయకులు పూంద్రు జయపాల్‌రెడ్డి, ఉజ్వల్ తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత



చెన్నారావుపేట : మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కొయ్యడి రాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా గ్రామానికి చెందిన ఉద్యోగ, వ్యాపార, వ్యవసాయదారుల సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు మంగళవారం రూ.13వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. అలాగే మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మెరుగు కుమారస్వామి, సమ్మెట భిక్షపతి, రాజు, రుద్ర రాజు, గణపతిరెడ్డి, రమేష్, సాంబయ్య, రాజు ఉన్నారు.